జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :99 పేజీలు 8 వెల : 5 శనివారం 20 డిసెంబర్ 2025






2 లో

### ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

వచ్చే జూన్ నాటికి సీతారామతో నీరు అందిస్తాం

పాలేరుకు గోదావరి జలాలను రప్పించడమే లక్ష్యం

జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే సంకల్పంతో పనులు



2 లో

### ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

**9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు.



# పలువురు కేంద్రమంత్రులతో భేటీ

**ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం చంద్రబాబు**

2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పోలవరం నిధుల విడుదలకు పాటిల్‌కు వినతి**

**ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని విన్నపం**

**వివిధ పథకాలతో చేయూత ఇవ్వాలని నిర్మలమ్మకు వినతి**

**దుగరాజపట్నంపై అనుమతులపై సోనోవాల్‌తో చర్చలు**



# మంగళగిరి, రాజమండ్రి టిడిపి అడ్డా

**ఇక్కడ ఓడించడం ఎవరితరం కాదు**

**రాజమండ్రి పర్యటనలో లోకేశ్**



రాజమండ్రి: చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలి పెట్టమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు తెలుసునన్నారు. శుక్రవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామని కొందరు అన్నారని.. కానీ అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మరో వందేళ్లు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో ఒక జబ్బు ఉందన్నారు. అదే అలక అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేపై అలగడం కంటే ఆయనపై పోరాడాలంటూ కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. నాలుగు గోడల మధ్య ఆయన చేస్తున్న తప్పులను చెప్పి సరి చేయాలంటూ వారిని కోరారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు.. టీడీపీకి అడ్డాలని వివరించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టీడీపీని ఓడించడం వైసీపీ తరం కాదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ నేత ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును వైసీపీ ప్రభుత్వంలో జైల్లో పెట్టి వేధించారని తెలిపారు. ఇక గతంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సైతం అసెంబ్లీ సాక్షిగా ట్రోల్ చేశారన్నారు. తన తల్లిని కూడా అవమానించారన్నారు. ఇవన్నీ తనకు గుర్తు ఉన్నాయని చెప్పారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని అన్యాయంగా 53 రోజులు జైలులో పెట్టారన్నారు. ఆ సమయంలో రాజమండ్రిలోని టీడీపీ కార్యకర్తలు.. తమ కుటుంబానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీలో కీలకంగా వ్యవహరించిన కార్యకర్తలను మంత్రి లోకేష్ సత్కరించారు. అలాగే కార్యకర్తల నుంచి వినతి పత్రాలు సైతం ఆయన స్వీకరించారు.


2 లో

### ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు

పండగల నేపథ్యంలో కొన్ని తేదీల్లో సవరణ



2 లో

### మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు

ఎఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం

టిటిడికి హైకోర్టు కీలక ఆదేశాలు

## ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట



2 లో

**సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి**

**వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం**

**పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము**

రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు.


2 లో

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

**ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి**

**గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు**

**ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి**

**గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్**

## అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ





**పలు అంశాలపై ఇరునేతలు చర్చలు**

న్యూఢిల్లీ:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు బేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చిందని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సైతం వీరు ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం క్రెడాయ్ నేషనల్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు

జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు.


2 లో

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# పలువురు కేంద్రమంత్రులతో భేటీ

ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం చంద్రబాబు



న్యూఢిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబుఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కి పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సీఎం విన్నవించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫేజ్-1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని సీఎం వివరించారు. ఫేజ్-1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టామని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని సీఎం వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదని గుర్తుచేశారు. ఫేజ్-1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు.

## ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట




హైదరాబాద్,: ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ ఛైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

## ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

ఖమ్మం: ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రాబోయే జూన్ నాటికి 25 వేల ఎకరాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. టన్నెల్స్ అన్నింటినీ శరవేగంగా పూర్తి చేసి అన్నదాతలకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పుకొచ్చారు. పాలేరుకు గోదావరి జలాలు వస్తేనే సీతారామ లక్ష్యం పూర్తవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తుమ్మల. మరోవైపు స్వామి నారాయణ స్కూల్ నిర్మాణం జరుగుతోందని.. వెలుగుమట్ల అర్బన్ పార్క్ నిర్మాణం పూర్తి చేసి మంచి మ్యూజియం, పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాను అన్ని విధాలా నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న పనులను వివరించారు. పర్యాటక ప్రాంతంగా ఖమ్మంను అభివృద్ధి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి. ప్రపంచస్థాయి డిజైన్‌తో నగరంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ పూర్తి కావొచ్చిందని వెల్లడించారు. ఖిల్లాకు రోప్ వే పనులు ప్రారంభమయ్యాయని.. జూన్ నాటికి మున్నేటిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పూర్తి కావొచ్చిందని.. అలాగే శిల్పారామం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెడికల్ కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఖమ్మంలో హరిత హోటల్ నిర్మాణం చేయబోతున్నామని చెప్పారు. 20ఎకరాలను టీటీడీకి అందజేస్తున్నామని.. వారి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మిగిలిన అన్ని చెరువులకూ కృష్ణా జలాలు అందజేస్తున్నామని అన్నారు.

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి



రాజన్నసిరిసిల్ల: పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు

న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. ఉక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి-జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

## మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు




అమరావతి): తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానుల లెక్కింపు పక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

హైదరాబాద్: దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో

# అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు

### ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

### సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు

### హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్

### ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ

పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

నిజామాబాద్: బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు.

# 21న మండల కేంద్రమైన తుగ్గలి లో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



డిసెంబర్ 21 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు మండల కేంద్రమైన తుగ్గలిలో వైఎస్ఆర్సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి,వైఎస్ఆర్సీపీ విభాగపు తాలూకా ఐటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డిలు తెలియజేశారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం రోజున జరిగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు మండల పరిధిలోని గల వైఎస్ఆర్సీపి నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు.

**హొళగుంద, ఉదయం న్యూస్:**





మండల పరిధిలో దేవరగట్టు కొండ గుహాలో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ,దేవునికి పెద్ద ఎత్తున పూలమాలలతో అలంకరించారు. అదేవిధంగా దేవాలయాల్లో భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. మరియు ఎల్లార్తి హాజరత్ శేక్షవలి షాషావలి తాత,సద్గురు సాయిబన్న తాత దర్గలో భక్తులు ప్రత్యేక ఫాతేహల్ నిర్వహించారు. సమ్మతగేరి గ్రామంలో శ్రీ ఆదిపరాశక్తి మరెమ్మ దేవి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. దేవాలయనీకి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# వేంపెంట గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు బట్టలు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ, సింగపూర్ నాగేశ్వరావు సతీమణి టేకూరి రేణుక

**ఉత్తేజిత ఆత్మకూరు**



పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు తరపున మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక, కుమారులు టేకూరి. కుందన్, టేకూరి. యువ లు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక లు మాట్లాడుతూ అందరితోపాటు వాళ్లు కూడా అన్ని పండుగలకు మంచి దుస్తులు వేసుకొని సంతోషంగా గడపాలని ప్రతి సంవత్సరం వికలాంగులకు, వృద్ధులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులమని, వృద్ధులమని అధైర్యపడొద్దు మీకు అన్ని విధాలుగా మేము తోడుగా ఉంటామని పిలుపునిచ్చారు.

ఈ సమాజ సేవా కార్యక్రమాలు గత 17 సంవత్సరాలుగా వేంపెంట గ్రామం మొదలుకొని సింగపూర్ దేశం వరకు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. మా కుటుంబం రాజకీయాలకతీతంగా, కుల మతాలకు అతీతంగా, పేదరిక నిర్మూలన కోసం మతసామరస్యంతో మానవత్వంతో అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించి, చేయూతను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామబూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, సుబ్బారావు, మద్దూరు ప్రసాద్, చిన్నస్వామి ఆచారి, శేషిరెడ్డి, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# చెలిమిల్ల గ్రామంలో మొక్కజొన్న, మినుము పంటపై గడ్డి మందు కొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని, నాకు నష్టపరిహారం ఇప్పించి, న్యాయం చేయాలి:–లక్ష్మీనారాయణ (కౌలు రైతు).

**ఉత్తేజిత ఆత్మకూరు**



పాములపాడు:–పాములపాడు మండలంలోని, చెలిమిల్ల గ్రామంలో సర్వే నెంబర్ 41/బిలో ఉన్న 6.81 సెంట్ల మొక్కజొన్న, మినుము పంటపై దుండగులు గడ్డిమందు కొట్టి నాశనం చేశారని కౌలు రైతు జి.లక్ష్మీనారాయణ, తండ్రి ప్రసాద్ విలేకరులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేను చెలిమిళ్ళ గ్రామంలోని జి.మురళి, తండ్రి ఎల్ల స్వామి కి చెందిన 41/బీలో ఉన్న 6.81 సెంట్ల పొలాన్ని రెండు లక్షల రూపాయలకు కౌలుకు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇందులో నాలుగు ఎకరాలు మొక్కజొన్న, 2.81 సెంట్ల లో మినుము పంట వేయడం జరిగిందన్నారు. ఈ పంటలకు 2 లక్షల, 70 వేల రూపాయల పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. అయితే ఈనెల 17వ తేదీ బుధవారం రోజున రాత్రి సమయంలో నాకు పంటలు బాగా పండుతున్నాయని ఓర్చలేక వల్లపు రెడ్డి.విజయ భాస్కర్, తండ్రి వెంకటస్వామి నా మొక్కజొన్న, మినుము పంటపై గడ్డి మందు కొట్టి నాశనం చేయడం జరిగింది. గతంలో కూడా ఈ విధంగానే గడ్డి మందు కొట్టి నాశనం చేసి భయభ్రాంతులకు నన్ను గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి అధికారులు విచారణ జరిపి నాకు పంట నష్టం కలిగించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని, నాకు నష్టపరిహారం ఇప్పించి, న్యాయం చేయాలని కోరారు.

# ఘనంగా స్వాగతం



శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలానికి విచ్చేసిన భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ గారికి శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ వివేక్ యాదవ్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ కొల్లాబత్తుల కార్తీక్ గారు, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు గారు తదితరులు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ గారి ధర్మపత్ని శ్రీమతి అనురాధ కుమార్ గారు కూడా స్వామి వార్ల దర్శనార్థం హాజరయ్యారు. డీఐపిఆర్ఓ, నంద్యాల

# ఫాస్టాగ్ పై కేంద్రం శుభవార్త: ఇక నో టోల్ గేట్స్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ వ్యవస్థ దేశంలోని అన్ని టోల్ గేట్‌ల వద్ద అందుబాటులోకి రానుంది. 2026 చివరి నాటికి దీన్ని అమలు చేయాలని ఉపరితల మంత్రిత్వ శాఖ భావిస్తోంది. భవిష్యత్తులో ఏఐ, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థ ద్వారానే టోల్ వసూళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటోంది. టోల్ ఛార్జీల వసూళ్లు ఏ%×% ఆధారిత వ్యవస్థల ద్వారానే జరుగుతాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు.

ఈ నూతన టోల్ విధానం శాటిలైట్, ఏ%×% సాంకేతికతలపై ఆధారపడి ఉంటుంది. వాహనదారులు టోల్ గేట్ల వద్ద ఆగాల్సిన అవసరం లేకుండా, గంటకు 80 కిలోమీటర్ల వేగంతో కూడా సునాయాసంగా దాటిపోవచ్చు. ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టోల్ వ్యవస్థ ద్వారా 1,500 కోట్ల రూపాయల మేర ఇంధనం ఆదా అవుతుంది. ప్రభుత్వానికి అదనంగా రూ. 6,000 కోట్ల రూపాయలు సమకూరుతాయని నితిన్ గడ్కరీ అంచనా వేశారు. వాహనదారులు, కేంద్ర ప్రభుత్వానికి లాభదాయకంగా విన్ టు విన్ విధానంలో ఉంటుందని చెప్పారు.

ఏ%×%

టోల్ కలెక్షన్లు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో విధానం కింద పనిచేస్తుంది. జాతీయ రహదారులపై టోల్ బూత్‌లు ఉండవు. వాటి స్థానంలో గాంట్రీ గేట్స్ నిర్మితమౌతాయి. ఈ గాంట్రీ గేట్లపై హై రిజల్యూషన్ కెమెరాలు, సెన్సార్లను అమర్చుతారు. ఒక వాహనం గరిష్ఠ వేగంతో వెళ్లినప్పటికీ, దాని నంబర్ ప్లేట్ ను గుర్తించి, విశ్లేషిస్తాయి. ఈ వ్యవస్థ ఆయా గేట్ల ఎంట్రీ–ఎగ్జిట్ లల్లో అమర్చుతారు. టోల్ ఛార్జీలు పూర్తిగా ఆటోమేటిక్‌గా వసూలు అవుతాయి.

# అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనార్థం శ్రీ భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుండి









**శ్రీశైలం / నంద్యాల జిల్లా : 19-12-2025**

దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వద్ద వేద పండితులు స్వాగతం పలికి భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ గారి దంపతులకు విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం, అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి పంచామృతాలతో లఘు రుద్రాభిషేకం, బిల్వార్చన, మల్లికా పుష్పాలతో మహా మంగళ హారతి భక్తిశ్రద్ధలతో దర్శనం చేశారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకులచే స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ త్రిశూల దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ గారి దంపతులు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రమునకు ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ కొల్లా బత్తుల కార్తిక్ గారు, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు భారత ఎన్నికల కమిషనర్ అనుసరించి పాల్గొన్నారు.

డిఐపిఆర్ఓ, నంద్యాల

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !---

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగకుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ది తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథీ' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91

రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా

రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్

విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు.

ఉదయం న్యూస్

# వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీ కి నష్టం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఏ.ఐ.సి.సి,పీసీసీ,క్రమశిక్షణ సంఘం ఫిర్యాదు చేస్తా.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిల్లిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు.శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలో ని 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై ప్రజలు తమ సంతృప్తిని ఓటురూపకంగా తెలిపారన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు,ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో 51 శాతం బీసీలను బరిలో దించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు.బీ.ఆర్.ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15-20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణం గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని ఆరోపించారు.ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ హైకామాండ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.లిబి ఎమ్మెల్యే గా నాపై, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జారిప కోపం ఉంటే ప్రత్యేక్షంగా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ,జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసేవాళ్ళతీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు,ప్రజలుగమనిస్తున్నారని,సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, క %జూఎెఎ% సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ కూల్ పాలిటిక్స్- కేటీఆర్ ఫ్రస్ట్రేషన్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాజకీయాలు అంటే మైండ్ గేమ్ ఎవరు ఎక్కువగా మైండ్ గేమ్ ఆడతారో వారిదే ఎక్కువగా పైచేయి అవుతుంది. ఈ మైండ్ గేమ్ ను అర్థం చేసుకోలేక ఫ్రస్ట్రేషన్ కు గురైతే మొదటికే మోసం వస్తుంది. ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అదే జరుగుతోంది. విజయాలతో కూల్ గా ఉన్న రేవంత్..మైండ్ గేమ్ గట్టిగా ఆడుతున్నారు. దీన్ని కేటీఆర్, హరీష్ రావు తట్టుకోలేక పోతున్నారు. ఫ్రస్ట్రేషన్‌కు గురవుతున్నారు. ఈ పరిస్థితిని కాంగ్రెస్ మరింత అనుకూలంగా మల్చుకుంటోంది.

బీఆర్ఎస్‌లో మరిన్ని సమస్యలు సృష్టించేలా రేవంత్ వ్యాఖ్యలు,

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించడానికి ప్రెస్ మీట్ పెట్టారు. మెజార్టీ సీట్లు సాధించారు కాబట్టి ఆయన చాలా కూల్ గా మాట్లాడారు. రాజకీయంగా బీఆర్ఎస్ పై ఎలాంటి విమర్శలు చేయాలో అలాంటివి చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ ఒక్క ఎన్నికలోనూ గెలవలేదని అన్నారు. అదే సమయంలో హరీష్ రావు పార్టీ నాయకత్వాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నట్లుగా వ్యాఖ్యలు చేశారు. వెంటనే హరీష్ రావు కంగారుగా స్పందించారు. కేటీఆర్‌కు తనకు మధ్య మిత్రభేదం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎప్పటికీ తన గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా ఉంటాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇప్పటికే కవిత హరీష్ రావును టార్గెట్ చేస్తున్నారు. హరీష్ పై సోషల్ మీడియాలో రకరకాల ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో హరీష్ ఒత్తిడికి గురవుతున్నారు.

ఫ్రస్ట్రేషన్ కు గురై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్.పంచాయతీ ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చాయని చెప్పుకుంటున్న బీఆర్ఎస్‌లో ఏ మూల కూడా ఆ జోష్ కనిపించడం లేదు. కేటీఆర్ పదే పదే ఫ్రస్ట్రేషన్ కు గురవుతున్నారు. కేసీఆర్ కంటే పెద్ద వయసు ఉన్న పోచారంను పట్టుకుని చనిపోవడమే మేలని వ్యాఖ్యానించారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపైనా అదే విధంగా నోరు పారేసుకుంటున్నారు. బీఆర్ఎస్ వైపు నుంచి అంతా క్లీన్ గా ఉండి అలా మాట్లాడినా ఓ అర్తం ఉంటుంది కానీ.. పదేళ్ల పాటు ఏ పార్టీని వదలకుండా,చివరికి కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను కూడా చేర్చుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆయన అలా మాట్లాడటం మాత్రం అభ్యంతరకరంగానే ఉంటుంది. పంచాయతీలు గెలిచామని కాంగ్రెస్ కు ప్రజలు షాకిచ్చారని ప్రచారం చేస్తున్నప్పుడు దానికి తగ్గ రాజకీయాలు చేయాలి. కానీ రేవంత్ రాజకీయ వ్యూహాల్లో చిక్కుకుని ఫ్రస్ట్రేషన్ కు గురవుతున్నారు.

రేవంత్ ను ఎదుర్కోవాలంటే కేసీఆర్ రావాల్సిందేనా?

ప్రస్తుత పరిస్థితి చూస్తూంటే రేవంత్ రెడ్డిని ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ తంటాలు పడుతోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఫ్రస్ట్రేట్ అవుతున్నారు. సిరిసిల్లలో ఆయన మెజార్టీ పంచాయతీలను కోల్పోయారు. కానీ హరీష్ రావు మాత్రం మెజార్టీ పంచాయతీలను సిద్ధిపేటలో గెల్చారు. గజ్వేల్ లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డిని ఎదుర్కొనేందుకు కేసీఆర్ రావాల్సిందేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. 21వ తేదీన పార్టీ ఎల్పీ కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశం తర్వాత కేసీఆర్ ఇక ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటారా మళ్లీ ఫామ్ హౌస్ కు వెళ్లిపోతారా అన్నది క్లారిటీ వస్తుంది. కేడర్ మాత్రం కేసీఆర్ రావాలని అప్పుడే రేవంత్ కు కౌంటర్ ఇవ్వగలుగుతామని అనుకుంటున్నారు.

# అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి . మాజీ ప్రభుత్వ సలహాదారు. పి ఆర్ , ఆర్ డి. ఏపీ.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అప్పులు చేయడంలో అగ్రస్థానంలో ఉందని. ఎలక్షన్లకు ముందు సంపాద సూచిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు అప్పులు . సృష్టిస్తున్నారని. నాడు జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి శ్రీలంకగా మారుస్తున్నారని ఎలక్షన్లకు ముందు 14 లక్షల కోట్లు 15 లక్షల కోట్లు అని తన ఎల్లో మీడియా ఎల్లో పత్రికల్లో తప్పుడు ప్రచారం చేశారని. నేడు ప్రతి మంగళవారం . అప్పుల వారంగా మారిందని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో 1.66. ఆరు వేల కోట్లు అప్పులు చేశారని. ఇప్పుడు. ఇథియోపియా. సౌత్ సూడాన్ .తో పోటీ పడుతున్నారని. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల్లో ఈ 18 నెల కాలంలో ఇప్పటికే 80% చేశారని. రెండు సంవత్సరాల కోవి డు. వల్ల ఆదాయం తగ్గిన. సంక్షేమ పథకాలను ఆపలేదని. కేంద్రం నిర్దేశించిన రుణ పరిమితికి మించి అప్పులు చేయడం చంద్రబాబుకి మొదటి నుండి అలవాటుగా మారింది. 2014 నుండి 2019 వరకు మధ్యలో ఏకంగా 16, 418 కోట్లు అప్పులు చేశారు. నాడు మద్యం ఆదాయంపై చేసిన అప్పులపై. చంద్రబాబు బృందం గగోలు పెట్టింది. కేంద్ర ఆర్థిక శాఖకు ఫిర్యాదు చేసింది .రాష్ట్ర శ్రీలంకగా మారుతుందని తన ఎల్లో మీడియా పత్రికల ద్వారా విష ప్రచారం చేసింది. నేడు చంద్రబాబు చేసింది ఏమిటి మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి అధిక వడ్డీకి 5.490. కోట్లు అప్పు చేశారు ఊరు వాడ బెల్ట్ షాపులు . పరిమిట్ రూముల తో. జనాన్ని మద్యం ఆంధ్ర ప్రదేశ్ గా .చేస్తున్నారని. సామాన్య కుటుంబాలు మద్యానికి బానిసలై అప్పుల పాలై కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. ఆర్థికంగా చితికి పోతున్నారని. ఇప్పుడు ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని తన ఎల్లో పత్రికల్లో మీడియాలో ప్రచారం చేస్తున్నారని. రాజధాని అమరావతికి. పోలవరానికి అని వేల కోట్ల అప్పులు చేస్తున్నారని అవి ఎక్కడ పోతున్నాయో ఎవరికీ తెలియదని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరూ కూడా ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనే మేలని అంటున్నారని .రాష్ట్రంలోని అన్ని వర్గాల

ప్రజలు జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు అని ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు జరిపిన వైసీపీ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెప్తున్నాయని. నాగార్జున రెడ్డి అన్నారు.

# ఉపాధిహామీ పథకం రద్దుకు కేంద్రం కుట్రల ను వ్యతిరేకించండి:సిపిఎం

**ఉత్తేజీత ఆత్మకూరు**




ఆత్మకూరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను వ్యవసాయ కూలీలు ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ కోరారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పట్టణం కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీ విగ్రహం ముందర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టనాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి “రాంరాం” పలకనున్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించారు. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనుల పేరుతో 60 రోజుల ఉపాధిని సస్పెండ్ చేసి ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తుంది.

ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్లు అదనపు భారం పడనుంది. ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో వున్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలదు? మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతు గా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలి. మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో దీన్ని వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, జి. నాగేశ్వరావు, ఎన్. వీరన్న, నాయకులు ఏ. కిరణ్, మహమ్మద్,, నబి, సామెలు, రైట్ బాష, మియ్యాస, నరసింహారెడ్డి, చౌదరి, దస్తగిరి,శీను, మద్దిలేటి, వలి, తదితరులు పాల్గొన్నారు.



# అబద్దలా పునాదులపై ఉన్న కాంగ్రెస్ కూలడం ఖాయం స్థానిక సంస్థల ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**

నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఈ రోజు పత్రికా సమావేశం జరిగింది. ఇట్టి సమావేశములో గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అలివికాని, ఆచరణ సాధ్యం కాని 420హామీలు, 6గ్యారంటీలు ఇచ్చి అమలు చేయలేక ప్రజల తీవ్ర వ్యతిరేకతకు గురైనారని గట్టు యాదవ్ అన్నారు. నిశ్శబ్ద విప్లవం ద్వారా ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీని, కె.సి.ఆర్ ని ఆదరించారని ఇది తట్టుకోలేని ఏం.ఎల్.ఏ అసహనంతో ప్రజాస్వామ్యానికి చేటు తెచ్చేవిధంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 59మంది సర్పంచులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డిది ప్రచార ఆర్భాటం.రేవంత్ ప్రజాధనాని తన ప్రచార ఆర్భాటం కోసం 3000కోట్లు దుబారా చేశారని అందాల పోటీలకు, తెలంగాణ సమ్మిట్, డిల్లీ పర్యటనలకు, ప్రజా పరిపాలన ప్రచారం కోసం, ఫుట్ బాల్ స్టేడియం కోసం ప్రజాధనాన్ని వాడి సంక్షేమ పథకాలు బంద్ పెట్టినారని ఆరోపించారు.కె.సి.ఆర్ హయాములో 135గ్రామ పంచాయతీలకు గాను 122పంచాయితీలు గెలిపించి ప్రజల హృదయాలలో నిలిచారని రేవంత్ పాలనలో వైఫల్యం చెందినందుకే 50శాతం పంచాయతీలకు పరిమితమైనారని ఎద్దేవా చేశారు.

ప్రజలు కె.సి.ఆర్ సుస్థిర పాలన నిరంజన్ రెడ్డి ప్రజాపాలన కోరుకుంటున్నారని అన్నారు.క్యాంపు కార్యాలయం ఎం.ఎల్.ఏ అబ్బ సొత్తు కాదు.బి.ఆర్.ఎస్ సర్పంచులు నీ గేటు కూడా తొక్కరు.

రాబోయే బి.ఆర్.ఎస్ ప్రభంజనములో ఎం.ఎల్.ఏ కొట్టుకుపోవడం ఖాయం.కృష్ణా నాయక్ మాజీ ఎం.పి.పి. ఏం.ఎల్. ఎ ఎన్ని అరాచకాలు, ప్రలోభాలు, దౌర్జన్యాలకు పాల్పడినా ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా నిలిచి 59మంది సర్పంచులను గెలిపించినారని కృష్ణా నాయక్ విమర్శించారు. నిరంజన్ రెడ్డి కట్టించిన క్యాంపు కార్యాలయంలో ఉంటూ బి.ఆర్.ఎస్ సర్పంచులను గేటు తొక్కనీయని అంటావా నిన్ను గేటు బయటికి మెడ పట్టి గెంటే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.ఘనపురం మండలం సమావేశంకు తులం బంగారం, మహిళలకు 2500, వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా ఇచ్చిన తర్వాతనే రావాలని డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వార్షిక తనిఖీలో భాగంగా జొన్నగిరి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి వెంకటరామయ్య.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రస్తుత సమాజంలో జరుగుచున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య తెలియజేశారు. శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను, పలు ఫైళ్లను ఆయన పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి,వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో గల కేసులు వివరాలను తెలుసుకొని విచారణ త్వరగా పూర్తి చేసి కేసులకు పరిష్కార మార్గం చూపాలని ఆయన అధికారులకు తెలియజేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట,మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా గట్టి చర్యలను తీసుకోవాలని ఆయన అధికారులకు తెలియజేశారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూ,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాల తనిఖీలను చేపట్టి ట్రాఫిక్ నిబంధనలను పాటించిన వారిపై జరిమానాలు విధించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలియజేశారు.గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరియు ప్రజలు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్,జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున,జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

**రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం**

**(అరకులోయ ఉదయం.న్యూస్)**



అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం కొర్రాయి పంచాయితీ జాముగుడ బాలికల జి టి డబ్ల్యూ ఏ పాఠశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు సాయిరాం పర్యటించారు తన ప్రమాణ స్వీకారం అనంతరం గిరిజన ప్రాంతంలో ప్రతి పాఠశాలలో సమస్యలు తెలుసుకోవడానికి వారానికి రెండుసార్లు పాఠశాలలను సందర్శిస్తున్నారు దీనికి అనుగుణంగా విద్యార్థుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకుంటున్నారు ఈ క్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యారాలు కళావతి ఉపాధ్యాయ సిబ్బంది సాయిరాం గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి స్వాగతం పలికారు అనంతరం సాయిరాం పాఠశాల విద్యార్థులతో సమస్యలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు అలాగే పాఠశాల తరగతు గదులను వసతి గృహాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు హాస్టల్ యొక్క శుభ్రతను చూసి వార్డెన్ ని అభినందించారు అనంతరం ఉపాధ్యాయులు సమస్యలను ఎస్టి కమిషన్ ముందు వినతి పత్రం రూపంలో అందించారు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో సమస్యలు ఉందని తెలిపారు వసతి గృహంలో మరుగుదొడ్లు చాలకపోవడం ప్రధాన సమస్య గా మారిందని అన్నారు డైనింగ్ హాల్ సరిపోక పోవడం మరియు ప్రధానంగా వాచ్మెన్ లేకపోవడం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని చూడడానికి ఏఎన్ఎం కావాలని తెలిపారు ముఖ్యంగా విద్యార్థులకు లైబ్రరీ కావాలని విన్నవించారు ఉపాధ్యాయులకు టీచర్స్ క్వార్టర్స్ లేకపోవడం ప్రధాన సమస్యని వివరించారు విద్యార్థులకు క్రీడ మైదానం కల్పించాలని కోరారు వసతి గృహం మరియు విద్యార్థుల రక్షణ కొరకు ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని విన్నవించారు సమస్యలను క్షుణ్ణంగా విన్న గౌరవ ఎస్టి కమిషన్ సభ్యులు తప్పకుండా పాఠశాల యొక్క సమస్యలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఉన్నత అధికారుల వద్దకు తీసుకువెళ్లి సమస్య పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సాయిరాం వెంట బురిడీ కొమ్ములు నాయుడు అరకు ఎస్టీ సెల్ అధ్యక్షులు, తాంగుల విశ్వనాథం సెంట్రల్ కాఫీ బోర్డు మెంబర్, తాంగుల రామదాసు మాజీ ఎంపీటీసీ డుంబ్రిగూడ పెదలబుడు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పూజారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా కేంద్రంలో 23 వ వార్డు వడ్డె గేరి అంగన్వాడి కేంద్రం దగ్గర బోరు బాగు చేయండి.మున్సిపల్ అధికారులకు ఉందే కోటి కౌశల్య అంజి విజ్ఞప్తి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో 23వ వార్డు నందు చెడిపోయిన బోర్లన్నీ బాగు చేయాలని కాలనీలో నివసిస్తున్న ప్రజలకు తాగునీటి ఇబ్బందు లేకుండా వారికి ప్రతిరోజు నీటి సౌకర్యం కల్పించాలని ప్రధానంగా 23 వార్డులో వడ్డె గేర్లు రిపేర్ లో ఉన్న బోరు ను బాగు చేయించి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని నీటి కష్టాలను తీర్చాలని వనపర్తి మున్సిపల్ కమిషనర్ ని అధికారులను బిజెపి పార్టీ 23 వ వార్డు ఇంచార్జ్ ఉందే కోటి కౌసల్య అంజి అధికారులను కోరారు వారు ఈ విషయాన్ని పత్రిక ముఖంగా తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# యుటిఎఫ్ బద్వేలు మండల కమిటీ ఎన్నిక

-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

యుటిఎఫ్ బద్వేలు మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. శుక్రవారం బద్వేలు లోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పరిశీలకులుగా, జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

మండల గౌరవాధ్యక్షులుగా పాల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులుగా ఎస్. దేవానందం, సహాధ్యక్షులుగా వై. రామయ్య,, సి.శివ భారతి, ప్రధాన కార్యదర్శిగా సి.కంచిరెడ్డి, ట్రెజరర్ గా ఎ.లాజరయ్య, మండల కార్యదర్శులుగా సి.హెచ్.సాగర్, ఆర్.రాజా, ఎస్.బాలయ్య, ఎన్.విజయభాస్కర్, నాగజ్యోతి, కె.శ్రీనివాసులు, ఎం.గుర్రయ్య, కె.వెంకటసుబ్బయ్య, కె.థామస్ ఫ్రాన్సిస్, ఆర్.వెంకట సుబ్బయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మాదన విజయ కుమార్, టి.శివ ప్రసాద్, కె.సుధాకర్, సి.కంచిరెడ్డి, ఎస్.దేవానందం, పి.వి.చంద్రశేఖర్, పబ్బతి చక్రపాణి, శ్రీకాంత్, కె.మురళీకృష్ణ, వెంకటేశ్వర రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఆర్.రమణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకుంటున్నాయన్నారు, ప్రభుత్వ విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఎస్.దేవానందం, మండల అధ్యక్షులు.
సి.కంచిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి.
ఎ.లాజరయ్య, మండల ట్రెజరర్.

# బూడిదపాడు సర్పంచ్ ను సన్మానించిన -ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఎమ్మెల్యే నివాసం.
నంది హిల్స్/వనపర్తి.పంచాయతీ ఎన్నికల 3వ విడత ఫలితల్లో పెబ్బేరు మండల పరిధిలోని బూడిదపాడు గ్రామానికిలి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గూడెం మన్యం భారీ మెజారిటీ సాధించి గెలుపొందారు.
నూతన సర్పంచ్ గా గెలుపొందిన సర్పంచ్ గూడెం మన్యం ని ఉపసర్పంచ్ లి%వీ.ఐ%.అన్వర్ ను మరియు వార్డ్ సభ్యులను వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులు హరిశంకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ వర్దన్ రెడ్డి,జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్ష వర్ధన్ రెడ్డి, తిరుపతయ్య, రాములు, మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్‌కు ముందువరుస స్థానం:

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కు టీఎన్జీవోల-టీజీవోల కృతజ్ఞతలు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యంత సమర్థవం తంగా విజయవంతంగా పూర్తిచేసినందుకు గౌరవ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టీఎన్జీవోల సంఘం మరియు టీజీవోల సంఘంల తరఫున పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువరుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మరియు టీజీవోల జిల్లా అధ్యక్షుడు జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు.
ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్విజయంగా ఎన్నికలను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు కోటా రామస్వామి, శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# SDPI నాయకుడు మృతి పట్ల జేఏసీ కన్వీనర్ బీరువాల భాష సంతాపం



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆర్లగడ్డ మండలం ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో SDPI పార్టీ నాయకుడు మృతి చెందిన సందర్భంగా ఈరోజు వారి దహన సంస్కారాలకు ఆర్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష గారు మరియు పలు కుల ప్రజాసంఘాల నాయకులు ఆయన అభిమానులు అంత్యక్రియల్లో పాల్గొనడం జరిగింది SDPI నాయకుడు యూసుఫ్ గారు, ఆయన చేసిన సేవలు మరువ లేని వని ఆయన లేని లోటు జేఏసీ కమిటీకి తీరని లోటు అని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా SDPI నాయకుడు అతావుల్లా ఆఫీస్ సాబ్ మరియు ఆర్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భరగొడ్ల హుస్సేన్ బాషా గారు నంద్యాల జిల్లా మాలమహానాడు సెక్రెటరీ చక్రవర్తి బద్రి నారాయణ రజకుల సంఘం ఆమడల రమణ గారు, బైక్ మెకానిక్ నూరు భాష హుస్సేన్ మజీద్ మౌజన్ హుస్సేన్ భాష గారు తదితరులు పాల్గొన్నారు

# భవ్య యాజమాన్యం 104 ఎం. ఎం.యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**

భవ్య యాజమాన్యం 104 ఎం ఎం యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం ప్రశాంత్ , పైలట్ రవి శేఖర్ కోరారు. శుక్రవారం సమస్యల పరిష్కరించాలని కోరుతూ రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
రాష్ట్ర 104 ఉద్యోగుల సమస్యలను అధికారులకు తెలియజేసినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే ఇచ్చిన లెటర్ రద్దు చేసుకుంటూ డ్యూటీ ఎక్కించాలి 104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 104 ఉద్యోగులకు గతము లో ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలన్నారు.



పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలన్నారు. భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయిన కానీ ఇప్పటివరకు ప్లే స్లిప్పులు నియామక పత్రాలు మరియు ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలేదు.గ్రామీణ ప్రాంతాలలో 104 సంజీవినిగా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగరు, మరియు ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ మందులు పూర్తిస్థాయిలో అందేలాగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. గత అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగులు అందరికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.పైన తెలిపిన సమస్యలు పరిష్కారం కొరకు పై అధికారులు కి పంపించమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కి వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు.

# నేడు, రేపు టెన్త్ ఫీజు చెల్లింపునకు అవకాశం..

**ఉదయం న్యూస్**




పదవ తరగతి పరీక్ష ఫీజుల చెల్లింపునకు శుక్ర, శనివారం (నేడు, రేపు) వరకు అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. రూ.500 అపరాధ రుసుముతో విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడి లాగిన్ ద్వారా ఫీజు చెల్లించాలని సూచించారు. తక్కువ వయసున్న విద్యార్థులు వయసు మినహాయింపు ఫీజును బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్సైట్లో చెల్లించవచ్చన్నారు. అలాగే ఒకేషనల్ విద్యార్థులు కూడా అదే వెబ్ సైట్ నుంచి ఫీజులు కట్టొచ్చని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చివరి రోజు వరకు వేచిచూడ కుండా వీలైనంత త్వరగా ఫీజులు చెల్లించాలన్నారు.

# తెర్నేకల్ గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**ఉదయం న్యూస్: దేవనకొండ డిసెంబర్ 19**



మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ శుభసందర్భంగా 25,26 వ తేదీలలో గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలు ఆలూరు శాసన సభ్యులు బుసెనే వీరుపాక్షి రెండవ బహుమతి 35 వేల రూపాయలు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మూడవ బహుమతి 25 వేల రూపాయలు వైస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి నాలుగవ బహుమతి 15 వేల రూపాయలు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ ఐదవ బహుమతి 10 వేల రూపాయలు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆరవ బహుమతి 5 వేల రూపాయలు వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ దేవనకొండ మండల ప్రెసిడెంట్ పులి నరేష్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన జట్లు 9642045942 ,9985002691 నంబర్లను సంప్రదించి 1000 రూపాయలు ప్రవేశ రుసుము చెలించి మీ యొక్క జట్లు పేర్లు నమోదు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ తెలిపారు.

# జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.


**ఉదయం న్యూస్: దేవనకొండ డిసెంబర్ 19**



మండల కేంద్రమైన దేవనకొండలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. శుక్రవారం జూనియర్ కళాశాల భోజన పథకం అమలు తీరుపై ఏఐఎస్ఎఫ్ నాయకులు వంట సిబ్బంది తో మాట్లాడి నాణ్యమైన భోజనాన్ని అందించాలని, సక్రమంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, మండల నాయకులు రవి, సురేంద్ర, ఉమేష్, అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.లి

# ఆకస్మితంగా తనిఖీ డీఎల్పిఓ తిమ్మక్క

**హొలగుంద ఉదయం న్యూస్**



మండలం కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ నందు శుక్రవారం ఆదోని డి ఎల్ పి ఓ తిమ్మక్క మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ నందు పంచాయతీ ఆకాశమితంగా తనిఖీ రికార్డు ను పరిశీలించారు ఎంపీడీవో కార్యాలయం లో పంచాయతీ సెక్రెటరీ ఏర్పాటు సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో మాట్లాడుతూ ఇంటి పను ట్యాక్స్ వసూలు చేయలని సెక్రెటరీ గ్రామంలో పారిశుద్ధ్యం పరిశుభ్రత ఉంచాలన్నారు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవ చేయాలని సూచించారు అదేవిధంగా ప్రతి ఒక్క ఇంటి చిత్త సేకరించాలని చెత్తను ఊరు బయట ఉన్న చెత్తాషెడ్డు తరలించలన్నారు అలాగే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ రావడంతో గ్రామంలో సమస్యలపై తెలుసుకోవడం కొరకు రావడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలలిత యు ఆర్ డి చక్రవర్తి పంచాయతీ సెక్రెటరీ షఫీ రాజశేఖర్ గౌడ్ రంగస్వామి లోకేష్ నాగరాజ రామాంజనేయులు మల్లేశ్వరి నాగరాజ రాజ్ కుమార్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తనయుడు పంపాపతి తదితరుల పాల్గొన్నారు

# ఫుట్బాల్ సంతోష్ ట్రోఫీ - అనంతపూర్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



భారతదేశంలో పురాతనమైన మరియు ప్రతిష్టాత్మకమైన ఫుట్బాల్ ట్రోఫీ లలో సంతోష్ ట్రోఫీ ఒకటి ఇది 1941 సంవత్సరం నుండి ఇప్పటివరకు నిర్వహిస్తున్నారు ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్లో అనంతపూర్ జిల్లాలో ఆర్డిటి క్రీడా మైదానంలో మొట్టమొదటిసారిగా 79 వ సంతోష్ ట్రోఫీ జి గ్రూపులో ఆంధ్రప్రదేశ్ ,తమిళనాడు, పాండిచ్చేరి, అండమాన్, నికోబార్ జరిగేటువంటి సీనియర్ ఫుట్బాల్ సంతోష్ ట్రోఫీ టోర్నమెంట్ ను కోటగిరి శ్రీధర్ గారు ప్రెసిడెంట్ ఆఫ్, ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , మరియు ఎం డానియల్ ప్రదీప్ ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో డిసెంబర్ 17వ తేదీ నుండి డిసెంబర్ 21వ తేదీ వరకు ఈ సంతోష్ ట్రోఫీ ఆర్డిటి స్పోర్ట్స్ మేనేజ్మెంట్ వారి సహకారంతో ఆర్డిటి స్టేడియం లో అనంతపూర్ లో జరుపబడుతున్నది ఈరోజు ఉదయం జరిగినటువంటి మ్యాచ్లో ఆంధ్రప్రదేశ్ వర్సెస్ తమిళనాడు జరిగిన మ్యాచ్లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జి పవన్ కుమార్ సెక్రటరీ ఏలూరు డిస్ట్రిక్ట్ డి మల్లేష్ సెక్రటరీ అనంతపూర్ డిస్ట్రిక్ట్ చిన్న రాజా ఈసీ అనంతపూర్ డిస్టిక్, ప్రశాంత్ ఫోటోగ్రాఫర్%=, చీ%, శ్రీనివాసులు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఈ మ్యాచ్ లని నిర్వహించారు

# త్వరలో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రభుత్వ మద్దతు ధర 8000తో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.
తుగ్గలి మండలం వ్యవసాయ అధికారి సురేష్ బాబు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రభుత్వం తెలియజేసిన మద్దతు ధర 8000 రూపాయలతో ప్రభుత్వం రైతుల యొక్క కందులను కొనుగోలు చేస్తుందని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండల వ్యాప్తంగా 36వేల ఎకరాలలో రైతులు కంది పంటను సాగు ఆయన తెలియజేశారు.తుగ్గలి మండలానికి డిసిఎంఎస్ తుగ్గలి వారు త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారని ఆయన తెలియజేశారు.కావున రైతులందరూ కందుల తేమశాతం 12 శాతంలోపు ఉండేలా చూసుకొని, కందులను జల్లెడతో శుభ్రపరిచి ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా పంట నమోదు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం కందులను కొనుగోలు చేస్తుందని ఆయన తెలియజేశారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# కొత్తపల్లి మండలానికి ఇప్పటివరకు 160 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకి అందజేత

**ఆత్మకూరు ఉత్తేజిత కొత్తపల్లి :**

ఇప్పటివరకు రైతు సేవ కేంద్రాల,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మరియు మన గ్రోమోర్ సెంటర్ల ద్వారా 160 మెట్రిక్ టన్నుల యూరియాని రబీ పంటల కోసం రైతులకు అందజేసాము.
రైతులు 1%దీ%, ఆధార్, మరియు %ఐదీ% నందు వేలిముద్ర వేయాలి.యూరియా పంపిణీలో రైతులు కూడా అధికారులకు సహకరించాలని తెలియజేశారు. రైతులు యూరియా కొరత ఉందని అపోహలు నమ్మకూడదు మరియు ఆందోళన చెందడం అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం,మండల తహసీల్దార్ ఉమా రాణి,%హా×% జయశేఖర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు, రైతుసేవ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సొసైటీ ఎలా రద్దు చేస్తారు



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నంద్యాలలోని విజయ పాల డైరీ లో టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం నేను ప్రెసిడెంట్ గా వేసిన సొసైటీ రద్దు ఈనెల 19వ తారీఖున ఎక్స్ప్లనేషన్ ఇవ్వాలని మీరు ఇల్లీగల్ గా వేశారంటూ నోటీసులు ఇవ్వడం జరిగింది, నేను దానికి క్లారిటీ ఇవ్వడానికి వస్తే ఇక్కడ ఎవరూ లేరు... నేను ప్రెసిడెంట్ గా వేసిన సొసైటీ ఎలా రద్దు చేస్తారు, ఇప్పుడు చైర్మన్ మరియు డైరెక్టర్లు మీరు ఎలా ఎన్నుకుంటారని నేను ప్రశ్నించడానికి వస్తే ఇక్కడ చూస్తే ఎవరూ లేరు, ఏదో త్రీ మెన్ కమిటీ అంటూ నన్ను ఒక రూమ్ లో కూర్చోబెట్టారు, నాకు నోటీసులు ఇచ్చి నేను మాట్లాడానికి వస్తే నాతో మాట్లాడే ధైర్యం కూడా మీకు లేనప్పుడు ఎందుకు నోటీసులు ఇచ్చారు... విజయ డైరీలో మీరు ఎన్నో అక్రమాలు చేస్తున్నారు టిడిపి పార్టీకి సంబంధించిన వారైతే, వారి సొసైటీలు రద్దు చేయడం వారిని ఇబ్బదులకు గురించేయడం ఎన్నో అక్రమాలు చేస్తున్నారని తెలిపిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...ఈరోజు పాల డైరీ కి సంబంధించిన ఉద్యోగస్తులు బయట ధర్నాకు కూర్చోవడం జరిగిందని, వారిని కూడా మీరు ఎంతో ఇబ్బందులు గురి చేసారు అని, ఏదైనా చేయాలనుకుంటే ప్రెసిడెంట్ మీద చూపించండి కానీ అనవసరంగా రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలిపిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !



ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫోటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు

బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ

పూర్తిచేయాలని,

లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలనుకుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

# పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

### పసుపు బియ్యంపై ప్రమాణాలు
### ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు
### టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు





హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌం టింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. బైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. చివరి రోజు బీఆర్ఎస్ బలపరిచిన రమావత్ శ్రీకాంత్ సైతం విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా, మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. మూడో విడతతో మూడు ఓట్ల అధిక్యంతో శ్రీకాంత్ గెలిచాడు. అదృష్టం వరించిన అభ్యర్థులు నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బెల్గాం తండా సర్పంచ్‌గా జాదవ్ గోకుల్‌దాస్ టాస్ ద్వారా ఎన్నికయ్యాడు. బెల్గాం తండా జీపీలో అనిల్, జాదవ్ గోకుల్‌కు 192 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా అదృష్టం గోకుల్‌ను వరించింది. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని కంఠం గ్రామంలో టాస్ ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజ్గిరి సాయినాథ్ గెలుపొందారు. ఇబ్రహీంపేట్ జీపీ, బోర్లం క్యాంపు తండాలో ఇద్దరు వార్డు సభ్యులను టాస్ ద్వారా నిర్ణయించారు.

# రీకౌంటింగ్‌లోనూ ఒక్క ఓటుతో విజయం

రంగాపూర్‌లో విజయం సాధించిన గంట రమేశ్

పెద్దపల్లి:
ప్రజాస్వామ్యంలో ఓటు
చాలా విలువైనది. ఒక్క
ఓటు ఎందరినో
గెలిపిస్తుంది
అంటుంటారు.
సామాన్యుడికి ఓటు
వజ్రాయుదం అన్నట్లు..
ఓటుతోనే ఏదైనా
సాధించవచ్చని అన్నట్లు..
తలరాతలనే తారుమారు
చేసేలా మారింది ఓటు.
పెద్దపల్లి మండలం
రంగాపూర్ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అదే ఆవిష్కృతమైంది.మూడో విడుత ఎన్నికల సందర్భంగా రంగాపూర్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థులుగా గంట రమేష్, కలబోయిన నరేందర్, ఈర్ల భువన్ తేజ్ పోటీ చేశారు. అయితే ఈ నెల 5న నామినేషన్లతో ప్రారంభమైన ఎన్నికల తంతు బుధవారం జరిగిన ఎన్నికలతో ముగిసింది.ఇక్కడ ఒకే పార్టీలో ఒకే నాయకునికింద ప్రధాన అనుచరులుగా చలామణి అయినవారు ఇప్పుడు ప్రత్యర్థులుగా మారి ఎన్నికల్లో తలపడ్డారు. అయితే హోరాహోరీగా జరిగిన ఎన్నికల ప్రచారంతో టగ్ ఆఫ్ వార్ లా కొనసాగింది. ఈ క్రమంలో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీలోనే పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావుకు ప్రదాన అనుచరులుగా ఉన్న ఇద్దరు నాయకులు ఆ గ్రామానికి మాజీ ప్రజాప్రతినిధులే కావడం విశేషం. అందులో ఒకరు గంట రమేష్ కాగా మరొకరు కలబోయిన మహేందర్ తమ్ముడు నరేందర్. వీరిద్దరు కూడా అదే గ్రామానికి ఒకే పార్టీ నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులుగా రంగంలో దిగారు, గత వారం రోజులుగా హోరాహోరీ జరిగిన ప్రచారంలో పోలింగ్ జరిగింది. గంట రమేష్ బ్యాట్ గుర్తుకు 886 ఓట్లు , ప్రత్యర్థి కలబోయిన నరేందర్‌కు 884ఓట్లు వచ్చాయి. అలాగే మరో అభ్యర్థి ఈర్ల భువనతేజకు 5 ఓట్లు పోలవగా, ఒక ఓటు నోటాకు పడింది. పోలైన ఓట్లలో 15ఓట్లు చెల్లకుండా పోయాయి. కెవలం రెండు ఓట్లతో గంట రమేష్ గెలువడం ఇరువర్గాలను ఆందోళనకు గురి చేసింది. పోలైన 15 ఓట్లు చెల్లనివిగాపోవడంతో అవి మాకు సంబంధించినవే అయి ఉండవచ్చని బావించిన ప్రత్యర్థి వర్గంతో పాటు అభ్యర్థి కూడా రీకౌంటింగ్ చేయాలనిపట్టు బట్టడడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పోలైన ఓట్లకు రీ కౌంటింగ్ జరిపారు. రీ కౌంటింగ్ అనంతరం గంట రమేష్‌కు ఒక ఓటు తగ్గి 885, కలబోయిన నరేందర్‌కు 884 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ తర్వాత ఒక ఓటు తగ్గిపోయి ఒకే ఒక్క ఓటుతో గంట రమేష్ తన సమీప ప్రత్యర్థి కలబోయిన నరేందర్‌పై విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఒక్క ఓటు ఇద్దరు అభ్యర్థులకు, వారి అనుచరగణానికీ గంటపాటు చెమటలు కక్కించింది.

## విజయోత్సవాలకు అనుమతి లేదు



# పంచాయతీ ఎన్నికలు అనుమానమే!

**యాదాద్రి భువనగిరి:** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎవరూ వియోత్సవ ర్యాలీలు జరుపుకోవద్దని కలెక్టర్ హన్మంతరావు ముందే ఆదేశించారు. అన్ని దశల్లో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాం. ఎన్నికల సంఘం నుంచి మార్గదర్శకాలు వచ్చే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. విజేతలు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దు. నియమ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. యాదాద్రి జిల్లాలో మూడో విడతలో 92.56 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం1,59,289 మంది ఓటర్లు ఉండగా, 1,47,432 ఓట్లు పోలయ్యా యి. 92.79 శాతంగా ఉన్న 73,640 మంది పురుషు లు, 92.33 శాతంగా ఉన్న 73,792 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు నిర్వహించిన ఆరు మండలాల్లోనూ 90 శాతానికి పైగా రికార్డు స్థాయిలో ఓటింగ్ శాతం నమోదైంది. అత్యధికంగా చౌటుప్పల్ మండలంలో 94.25 శాతం మంది ఓటేశారు. ఆ తర్వాత గుండాలలో 92.83, సంస్థాన్ నారాయణపురంలో 92.44 శాతం, మోటకొండూరులో 92.28, అడ్డగూడూరులో 91.29 శాతం, మోత్కూరులో 90.11 శాతం మంది ఓటేశారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడో విడత పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ కొనసాగింది. ఈ మేరకు అధికార యం త్రాంగం ఏర్పాట్లు చేసింది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. జిల్లాలోని

ఆరు మండలాల్లో 114 సర్పంచ్ పదవులు, 993 వార్డు పదవులకు ఎన్నికలు నిర్వహించారు.

## వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు

విజయవాడ: వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై గురువారం కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు.

# మందులు వాడినా దగ్గు తగ్గట్లేదా.. ఈ విటమిన్ లోపం కావచ్చు..!



ఎన్ని జలుబు, దగ్గు వదల్లేదా..? ఎన్ని మందులు వాడినా, రెమిడీస్ ఫాలో అయినా దగ్గు నుంచి ఉపశమన దొరకట్లేదా..? దగ్గు వల్ల ఒళ్లు నొప్పులు, అలసట కూడా ఇబ్బంది పెడుతున్నాయా..? మీ సమాధానం అవును అయితే.. మీరు దీర్ఘకాలిక దగ్గుతో బాధపడున్నారని అర్థం. క్రానిక్ కఫ్‌కు విటమిన్ బి12 లోపం కావచ్చు. విటమిన్ బి12 ను కో బాలమిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్, ఇది చెమట, మూత్రం ద్వారా శరీరం నుంచి సులభంగా బయటకు వెళ్లిపోతుంది. ఇందువల్ల ప్రజలు తరచుగా విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటారని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ అన్నారు. విటమిన్ బి12 లోపం కారణంగా దీర్ఘకాలిక దగ్గు సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. దగ్గుకు, విటమిన్ బి12 మధ్య ఉన్న సంబంధం గురించి నమామి అగర్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో స్టేర్ చేశారు. విటమిన్ బి12 మెండుగా ఉండే ఆహార పదార్థాల గురించీ మనతో షేర్ చేసుకున్నారు.

విటమిన్ బి12, దీర్ఘకాలిక దగ్గుకు సంబంధం ఏమిటి.. విటమిన్ బి12 సహజంగా మన రోజువారీ ఆహారంలో లభిస్తుంది. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ కథనం ప్రకారం, ఇది కేంద్రకామ్లాల సంశ్లేషణలో, ఎర్ర రక్తకణాలు ఏర్పడడానికి, యాంటీబాడీల ఉత్పత్తికి, నాడీ కణపు మైలిన్ తొడుగు ఉత్పత్తికి ఉపయోగపడుతుంది. మెదడు, నరాల కణాల పనితీరు, అభివృద్ధిలో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుంది. ది అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లోని ఒక అధ్యయనం ప్రకారం, దీర్ఘకాలిక దగ్గును ఇంద్రి నరాల వ్యాధి ద్వారా వర్గీకరించారు. విటమిన్ బి12 లోపం కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది, ఇది వివిధ వైకల్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక దగ్గును తగ్గించడానికి.. విటమిన్ బి12 రిచ్ ఫుడ్స్ తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు.?

విటమిన్ బి12 ఎంత తీసుకోవాలి.. ప్రకారం, మీ వయస్సు, ఆహారపు అలవాట్లు, వైద్య పరిస్థితి, అనేక ఇతర అంశాలపై ఆధారపడి విటమిన్ %దీ%12 తీసుకోవలసి ఉంటుంది. అయినప్పటికీ, పిల్లలకు సగటున 0.4-1.2 మైక్రోగ్రాములు తీసుకోవాలి, యువకులు 1.8 నుంచి 2.4 వరకు తీసుకోవాలి. పెద్దలు 2.4% వరకు తీసుకోవచ్చు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు 2.6 నుంచి 2.8 విటమిన్ బి12 తీసుకోవలసి ఉంటుంది.





సాల్మన్.. డేటా ప్రకారం, 100-గ్రాముల సాల్మన్‌లో 3.2 విటమిన్ బి12 ఉంటుంది. అంతేకాకుండా, సాల్మన్ చేపలలో ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇది విటమిన్ బి12 లోపాన్ని తీర్చడమే కాదు.. శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. పెరుగులో ప్రొబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయని మనకు తెలుసు, దీనిలో విటమిన్ విటమిన్ బి12 కూడా మెండుగా ఉంటుంది. డేటా ప్రకారం, 100-గ్రాముల పెరుగులో 0.8 విటమిన్ బి12 ఉంటుంది, ఇది జీవక్రియ, నరాలు, కణాల అభివృద్ధిక సహాయపడుతుంది. డేటా ప్రకారం ఒక పెద్ద ఉడికించిన గుడ్డులో 0.6 విటమిన్ బి12 ఉంటుంది. గుడ్డులో ప్రోటీన్,







అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, విటమిన్ బీ6, విటమిన్ ఏ, ఐరన్, జింక్, కాపర్, మెగ్నీషియం వంటి పోషకాలూ అధికంగా ఉంటాయి. పప్పులలో పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, సి, ఇ, కె వంటి విటమిన్లు ఉంటాయి. క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, కాపర్, ఐరన్, జింక్ వంటి ఖనిజ లవణా లు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తా యి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయ నం ప్రకారం శనగలు విటమిన్ బి12 ప్రధాన వనరు లలో ఒకటి. నట్స్, విత్తనాలు.. మీరు మొక్క ల ఆధారి త ఆహారం తీసుకుంటే, శరీ రంలో విటమిన్ బి12 లోపాన్ని నివారించ డానికి బాదం, జీడిపప్పు, పొద్దు తిరుగుడు గింజలు,

## మీ అందం కాపాడుకోవడానికి..

అందమైన, మృదువైన, బిగుత్వైన చర్మం కావాలని, మేని ప్రకాశవంతంగా మెరవాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అందాన్ని రెటింపు చేసుకోవడానికి ఏవేవో క్రీమ్‌లు వాడతారు, రకరకాల బ్యూటీ ట్రీట్మెంట్స్ తీసుకుంటూ ఉంటారు. సౌందర్యాన్ని మెరుగుపరచుకోవడానికి పోషకాహారం కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చర్మ ఆరోగ్యానికి పోషకాహారం ఎంత ముఖ్యమో.. కొన్ని ఆహారాలకూ దూరంగా ఉండటమూ అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. మీరు అందంగా ఉండటానికి.. ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోకూడదో ఈ స్టోరీలో చూద్దాం.



ఉప్పు లేకపోతే.. ఆహారానికి రుచి రాదు. అయితే, ఉప్పు అతిగా తింటే.. చర్మ ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మితంగానే ఉప్పు తీసుకోవాలని అంటున్నారు. ప్రాసెస్ చేసిన, ప్యాకేజ్ ఫుడ్‌లో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారం తినకపోవడమే మంచిది.



కాఫీ అతిగా వద్దు.. కొంతమందికి కాఫీని అతిగా తాగుతుంటారు.. రోజుకు ఐదారు కప్పులు లేపేస్తుంటారు. అయితే, కాఫీ ఎక్కువగా తాగితే.. అందం తరిగిపోతుందని నిపుణులు అంటున్నారు. కాఫీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది.. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీంతో చర్మం నిగారింపు కోల్పోతుంది. దీనివల్ల చిన్నతనంలోనే వయసు పైబడిన ఛాయలు చర్మంపై కనిపిస్తాయి. మీ అందాన్ని రక్షించుకోవడానికి..కాఫీ మితంగా తాగడం మేలు.?



చాక్లెట్స్ వద్దు.. అమ్మాయిలు చాక్లెట్స్ అంటే ఎంతో ఇష్టపడుతుంటారు. అయితే చాక్లెట్స్ ఎక్కువగా తింటే.. శరీరంలో చక్కెర శాతం పెరిగితే చిన్నవయస్సులోనే చర్మంపై ముడతలు గీతలు ఏర్పడతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. చక్లెట్స్ తక్కువగా తినండి. అలాగే స్వీట్స్ కూడా మితంగా తీసుకోండి.



ఈ ఆహారం వద్దు.. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఆహారం అధికంగా తింటే.. మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉందని ఓ అధ్యయనంలో వెల్లడైంది.

## ఉప్పు ఎక్కువైతే...

వంటల్లో అన్ని వేసి చూడు.. నన్ను వేసి చూడు.. ఇలా ఉప్పు అంటుందట. అవును వండినప్పుడు ఉప్పు ఎక్కువైనా, తక్కువైనా వాటిని తినడానికి అంతగా ఇష్టపడరు. ఉప్పు సరిగ్గా ఉండాలి. అయితే, అనుకోకుండా ఒక్కోసారి ఉప్పు ఎక్కువవుతుంది. అప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ఉప్పు నార్మల్ అవుతుంది. అవేంటో తెలుసుకోండి.

ఉల్లిపాయ, టమాటలు.. మీ కూరల్లో ఉప్పు ఎక్కువగా ఉంటే ఉల్లిపాయ, టమాటల్ని కొద్దిగా ఉడికించి మిక్సీ పట్టి ఆ పేస్ట్‌ని కూరలో వేసి ఉడికించండి. అయితే, వీటి పచ్చి వాసన పోయే వరకూ కూరల్ని మరిగించండి. దీని వల్ల కూరలకి ఎక్స్‌ట్రా టేస్ట్ యాడ్ అవుతుంది.



కొబ్బరిపాలు.. కొబ్బరిపాలు కూరల్లో, వంటల్లో కలిపితే రుచి రావడమే కాదు, ఉప్పు కూడా తగ్గుతుంది. కాబట్టి, కొబ్బరి నుంచి పాలు తీసి ఉప్పు ఎక్కువైన వంటలో వేసి సిమ్‌లో







ఉడికించండి. అయితే, కొబ్బరిపాలు చిక్కగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ నీరు కలిపితే ఎక్కువసేపు ఉడికించండి.

గోధుమ పిండి.. ఉప్పుని తగ్గించేందుకు మరో బెస్ట్ పదార్థం గోధుమపిండి. గోధుమపిండిలో కొద్దిగా నీరు వేసి ఉండల్లా వేసి వంటల్లో వేయండి.. కాసేపటి తర్వాత వాటిని తీసేయండి. దీని వల్ల మీ కూరల్లో ఉప్పు తగ్గిపోతుంది. అయితే, గోధుమపిండి ముద్దలు వేశాక కూరల్ని వేడి చేయొద్దు. కూరల్లో ఉప్పు ఎక్కువైనప్పుడు బాధపడాల్సిన అవసరం లేదు.


## ఇలాంటి దోసకాయలు చేదుగా ఉంటాయ్..



దోస కాయలు తింటే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. అందుకే, వీటిని ఎక్కువగా తీసుకుంటారు. చాలా మంది ఈ పండ్లలో కేలరీలు తక్కువ ఉంటాయి. వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల దాహం తీరుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. కాబట్టి, వీటిని ఎక్కువ మంది తీసుకుంటారు. సలాడ్స్‌లా తీసుకోవడం, స్నాక్‌లా తీసుకోవడాన్ని ఇష్టంగా తీసుకుంటారు.

కొనేటప్పుడు.. దోసకాయలను కొనేటప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడు వాటిని చేదులేకుండా కొనుక్కోవచ్చు. వీటిని చిన్న చిట్కాల ద్వారానే గుర్తించొచ్చు.

పీల్‌ని చూసి.. దోసకాయల్ని కొనేటప్పుడు వాటి పై చర్మాన్ని జాగ్రత్తగా పరిశీలించండి. పై తొక్క ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దానిపై కొద్దిగా పసుపు రంగులో ఉంటాయి. మెత్తగా ఉండొద్దు.. అదే విధంగా దోసకాయలు మెత్తగా ఉండొద్దు. గింజలు ఎక్కువగా ఉండడం, బోలుగా ఉండే దోసకాయలు చేదుగా ఉంటాయి. అందుకే వాటిని మెత్తగా ఉండేవి కొనొద్దు. గట్టిగా ఉండాలి.



సైజ్. దోసకాయ సైజ్ గురించి కూడా ఆలోచించాలి. చిన్న దోసకాయలు తీసుకోవాలి. ఇవి పెద్దగా, మందంగా ఉండొద్దు. ఇలాంటివి రుచిగా ఉండవు. పైగా చేదుగా ఉంటాయి.



ఇలా వద్దు.. కొన్ని దోసకాయలు వంగిపోయినట్లుగా ఉంటాయి. అదే విధంగా, పైన గీతలు ఉంటే వాటిని తీసుకోకపోవడమే మంచిది. ఇలాంటివి రుచిగా ఉండవు. చేదుగా ఉంటాయి. కాబట్టి, వీటిని హ్యాపీగా కొనుక్కోవచ్చు.





## ఆసనాలతో హైబీపి తగ్గుతుంది..

మనకి చాలా సమస్యలు ఉంటాయి. ఎప్పుడు కూడా ఏదో ఓ సమస్యతో బాధ పడుతుంటారు. వీటన్నింటికి మంచి లైఫ్ స్టైల్ పాటించడం, డాక్టర్ సూచించిన మందులు తీసుకోవడంతో పాటు యోగాతో చెక్ పెట్టొచ్చు. అవును, చాలా సమస్యలకి యోగాతో చెక్ పెట్టొచ్చు. అందులో హైబీపి ఒకటి. ముందుగా యోగా మ్యాట్‌పై ఉండి టేబుల్ పొజిషన్‌లో ఉండండి. నెమ్మదిగా తుంటిని పైకి ఎత్తి పీల్చుకోండి. ఈ సమయంలో మోచేయి, మోకాలు నిటారుగా ఉంచండి. శరీరాన్ని ఆకారాన్ని తిప్పినట్లుగా ఉంచండి.



ఇలా ఉండగలిగేంత సేపు ఉండి 15-30 సెకన్ల పాటు ఇలాగే ఉండి.

బాలాసనం.. ఇది చాలా ఈజీ.ముందుగా యోగా మ్యాట్‌పై మోకాళ్ళ మీద కూర్చోండి. మడమల మధ్య గ్యాప్ ఉండాలి. కాళ్ళ మధ్య ఖాళీ ఉండదు. మీ రెండు మోకాళ్ళని వేరుగా ఉంచండి. ఇప్పుడు దీర్ఘంగా గాలి పీల్చి, శరీరాన్ని మీ తొడల మధ్య ఉంచుతూ నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. పశ్చిమోత్తనాసనం.. మందుగా యోగా మ్యాట్‌పై నేరుగా కాళ్ళని చాపి కూర్చోండి. మోకాళ్ళని కలిపి ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులని తలపైకి లేపండి. వీపుని నిటారుగా ఉంచండి. చేతుల కండరాలని కూడా నిటారుగా ఉంచండి. రెండు చేతులని కలిపి నెమ్మదిగా ముందుకు వంగి శ్వాస పీల్చుకోండి. ఈ పొజిషన్‌లోనే చేతులు, పాదాల వరకూ ఉంచండి. మోకాళ్ళని వంచొద్దు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలి. బచ్చలికూర, ఉల్లిపాయ, స్ప్రింగ్ ఆనియన్, బ్రకోలీ వంటి ఆకుకూరలు తీసుకోండి. ఒత్తిడిని తగ్గించుకోండి. మనసుకి నచ్చిన సంగీతాన్ని వినండి.





## అరటిపండుతో ఇలా చేస్తే డార్క్ సర్కిల్స్ దూరం..

చాలా మందికి కళ్ళతోనే పెరుగుతుంది. కళ్ళు ఎంత ఆకర్షణీయంగా ముఖం అంత కళగా కనిపిస్తుంది. కానీ, కొంతమందికి కంటి చుట్టూ వలయాలు ఏర్పడి చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది.

సమస్య ఎందుకొస్తుంది.. నిద్రసరిగ్గా పోకపో వడం, పోషకాహార లోపం కారణంగా కంటి చుట్టూ నల్లని వలయాలు ఏర్పడతాయి. వీటిని పోగొట్టేందుకు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అందులో అరటిపండు తొక్క కూడా బాగా హెల్ప్ చేస్తుంది. వీటిని సరిగ్గా వాడడం వల్ల కంటి చుట్టూ బ్లాక్ సర్కిల్స్ దూరమవుతాయి.

అరటిపండు తొక్క..అరటిపండు తొక్కలో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల కంటి చుట్టూ నల్లని వలయాలు దూరమై చర్మాన్ని మెరుగ్గా చేస్తాయి. వీటితో పాటు అరటిపండు తొక్కలో విటమిన్ ఎ, బి, సి, ఇ మరియు జింక్‌లు ఉంటాయి. ఇవి మీ చర్మాన్ని చక్కగా ఉంచుతాయి. అరటిపండు తొక్కలో





కొల్లాజెన్ పెంచి రక్తప్రసరణ మెరగ్గా చేసే గుణాలు ఉన్నాయి.


ఏం చేయాలంటే.. నల్లని వలయాలని తొలగించేందుకు ముందుగా అరటి పండు తొక్కను ఫ్రిజ్‌లో ఉంచండి. దాదాపు 15 నుంచి 20 నిమిషాల పాటు ఫ్రిజ్‌లోనే పెట్టాలి. తర్వాత కంటి చుట్టూ అప్లై చేయాలి. తొక్కలని ముక్కలుగా చేసి సుమారు 15 నిమిషాల పాటు కళ్ళ కిందే ఉంచండి. తర్వాత నీటితో ముఖాన్ని కడగాలి. దీనిని వారంలో 2, 3 సార్లు చేస్తే మంచి బెనిఫిట్స్ ఉంటాయి.





నిమ్మరసం, తేనె.. ముందుగా అరటిపండు తొక్కను కొద్దిగా పీల్ చేసి పేస్టులా చేయండి. ఇందులో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం, తేనె కలపాలి. తర్వాత తయారు చేసుకున్న పేస్టుని కళ్ళ కింద అప్లై చేయాలి. 8నుండి 10 నిమిషాలపాటు వదిలేయాలి. తర్వాత నీటితో ముఖాన్ని కడ గాలి. దీని వల్ల నల్లని వలయాలు తగ్గుతాయి. ఇక అరటిపండు తొక్కని పేస్టులా చేసి అందులో అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. తర్వాత తయారు చేసిన పేస్టుని ముఖానికి ప్యాక్‌లా వేయాలి. ముఖ్యంగా కళ్ళ కింద వేయాలి. ఆరిన తర్వాత నీటితో

# పెద్ద ప్లానింగే





పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం టాలీవుడ్‌లోనే కాదు, దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ ఉన్న నటుడిగా కొనసాగుతున్నారు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఆయన చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి నెలకొంది. అదే సమయంలో ఒకప్పుడు టాలీవుడ్‌లో బిజీ హీరోగా వెలుగొందిన మంచు మనోజ్ పేరు కూడా మళ్లీ ఇండస్ట్రీలో చర్చకు వస్తోంది. వరుస ఫ్లాపులు, వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదుడుకుల కారణంగా కొన్నేళ్ల పాటు సినిమాలకు దూరమైన మనోజ్ ఇప్పుడు కొత్త ఉత్సాహంతో కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లో పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో వీరిద్దరి పేర్లు ఒకే ప్రాజెక్ట్‌తో లింక్ కావడం ఆసక్తికరంగా మారింది.

ఒకప్పుడు యంగ్ హీరోల జాబితాలో మంచి స్థానం సంపాదించుకున్న మంచు మనోజ్, అనుకోని బ్రేక్‌తో పూర్తిగా సైలెంట్ అయ్యాడు. వరుస పరాజయాలు ఆయన కెరీర్‌పై ప్రభావం చూపగా, వ్యక్తిగత జీవితంలో వచ్చిన సమస్యలు మరింత దూరం తీసుకెళ్లాయి. దాదాపు ఐదు నుంచి ఆరు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఒక దశలో ఇండస్ట్రీకి గుడ్‌బై చెప్పినట్టే కనిపించాడు. అయితే గత ఏడాది నుంచి మళ్లీ నటనపై దృష్టి పెట్టి, సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టాడు. ఈ ఏడాది మంచు మనోజ్ నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. రీఎంట్రీ మూవీగా వచ్చిన 'భైరవం' బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో నిలవకపోయినా, 'మిరాయ్' మాత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఈ రెండు చిత్రాల్లోనూ మనోజ్ హీరోగా కాకుండా విలన్ పాత్రల్లో కనిపించడం విశేషం. ముఖ్యంగా 'మిరాయ్'లో ఫుల్ లెంగ్త్ నెగెటివ్ రోల్ చేసి తన నటనతో ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకున్నాడు. దీంతో టాలీవుడ్‌కు ఒక బలమైన విలన్ దొరికాడనే అభిప్రాయం కూడా ఇండస్ట్రీలో వినిపిస్తోంది.

అయితే మనోజ్ నెగెటివ్ పాత్రలకే పరిమితం కావడం లేదు. హీరోగా కూడా మళ్లీ తన సత్తా చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. తాజాగా ఆయన హీరోగా ' డేవిడ్ రెడ్డి ' అనే సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రస్తుతం క్యాస్టింగ్ వర్క్ జరుగుతోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో ఆసక్తికర అంశం బయటకు వచ్చింది. 'డేవిడ్ రెడ్డి'లో రెండు కీలక అతిథి పాత్రలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. వాటిలో ఒక పాత్రను తమిళ స్టార్ హీరో శింబు చేయనున్నాడని సమాచారం. మనోజ్‌కు, శింబుకు మంచి స్నేహం ఉండటంతో ఈ వార్తకు బలం చేకూరుతోంది. అంతేకాదు, మరో క్యామియో కోసం మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్‌ను సంప్రదించినట్టు టాక్ వినిపిస్తోంది.

# లోకేష్ కనగరాజ్‌తో పాజెక్ట్ లోడింగ్!





ఇటీవలే 'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా సంచలన హైప్ సృష్టించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు సౌత్ ఇండియా కాదు పాన్ ఇండియా రేంజ్‌లో అత్యంత డిమాండ్ ఉన్న స్టార్‌గా నిలిచాడు. తన స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ ఎనర్జీ, క్యారెక్టరైజేషన్ అన్నీ కలిసి బన్నీని అల్టిమేట్ క్రౌడ్ పుల్లర్‌గా మార్చాయి. స్టార్ దర్శకులు, నిర్మాతలు కూడా తనతో సినిమా చేయడానికి క్యూలో నిలిచే స్థాయికి చేరుకున్నారు. పుష్ప 2తో గ్లోబల్ మార్కెట్‌లో సత్తా చాటిన అల్లు అర్జున్ ఇకపై తీసుకునే ప్రతి ప్రాజెక్ట్ కూడా భారీ అంచనాలతోనే ముందుకు సాగుతోంది.

ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఒక భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తుండటం ఇప్పటికే నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా మారింది. అట్లీ సినిమా అనగానే మాస్, స్టైల్, భావోద్వేగం అన్నీ ఒక ప్యాకేజీగా ఉంటాయి. 'జవాన్'తో వెయ్యి కోట్ల రూపాయల డైరెక్టర్‌గా ఆవిర్భవించిన అట్లీ.. బన్నీతో తీస్తోన్న మూవీ పాన్ ఇండియా స్థాయిలో హైప్ సృష్టిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే 50 శాతం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. అట్లీ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా భారీ స్కేల్‌లో తెరకెక్కుతూ, బన్నీ కెరీర్‌లో మరో మైలు రాయిగా నిలవనుందన్న నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది.ఇదిలా ఉండగా అల్లు అర్జున్ తర్వాతి ప్రాజెక్ట్‌గా మరో పెద్ద సంచలనం రాబోతుందనే వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. తమిళ ఇండస్ట్రీలో వరుస సూపర్ హిట్లు ఇచ్చి తన ప్రత్యేక యూనివర్స్‌తో హైప్ క్రియేట్ చేసిన లోకేష్ కనగరాజ్ ఇప్పుడు టాలీవుడ్ బాట పట్టనున్నాడట. లేటెస్ట్ టాక్ ప్రకారం, లోకేష్ కనగరాజ్ ఇటీవల అల్లు అర్జున్‌కు ఒక శక్తివంతమైన కథను వినిపించగా ఆయనకు చాలా బాగా నచ్చిందట. దీంతో బన్నీ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే ప్రచారంతో కోలీవుడ్, టాలీవుడ్లో చర్చనీయాంశమైంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మించబోతున్నట్లు ఇండస్ట్రీ సర్కిల్స్ చెబుతున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ మ్యూజిక్ అందిస్తాడన్న వార్త మరింత ఎగ్జైట్‌మెంట్ క్రియేట్ చేస్తోంది. షూటింగ్ 2026 చివర్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. లోకేష్ యాక్షన్ డిజైన్, బన్నీ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే భారీ విజువల్ ఫైర్‌వర్క్స్‌గా అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ లోకేష్ ప్రాజెక్ట్‌లో బిజీ కాబోతున్నాడట. ఈ చిత్రం 2027లో విడుదలయ్యే అవకాశముందని తెలుస్తోంది. లోకేష్ సినిమా తర్వాత అత్యంత ఆసక్తికరమైన 'పుష్ప 3' పనుల్లోకి అల్లు అర్జున్ వెళ్లనున్నాడనే టాక్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. దీంతో బన్నీ వరుసగా మూడు పాన్ ఇండియా భారీ ప్రాజెక్టులకు కమిట్ అవ్వడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేపుతోంది.

# ఒకేసారి రెండు సీక్వెల్స్..



బాలనటుడిగా కెరీర్ మొదలుపెట్టి హీరోగా ఎదిగిన తేజా సజ్జా టాలీవుడ్‌లో కొత్త తరహా కథలకు ప్రాధాన్యం ఇస్తూ తనకంటూ ప్రత్యేకమైన మార్కెట్ సృష్టించుకుంటున్నాడు. ముఖ్యంగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'హనుమాన్' సినిమా తేజ కెరీర్‌నే కాదు, మొత్తం తెలుగు సినిమా థింకింగ్‌నే మార్చేసింది. తక్కువ బడ్జెట్‌తో కూడా పాన్ ఇండియా రేంజ్‌లో కలెక్షన్లు సాధించడం ద్వారా తేజ సజ్జా దేశవ్యాప్తంగా స్టార్ ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్, భిన్నమైన కథలకు సెట్ అయ్యే నైపుణ్యం ప్రేక్షకులకు బాగా నచ్చేసింది. అదే జోరును 'మిరాయ్' ద్వారా కొనసాగించారు. విజువల్‌గా రిచ్‌గా, వేరే కాన్సెప్ట్‌తో వచ్చిన మిరాయ్ కూడా మంచి విజయం సాధించి తేజకు మరోసారి పాన్ ఇండియా రేంజ్‌లో మంచి క్రేజ్‌ను తీసుకువచ్చింది. దీని వెంటనే, మార్చి నాటికి 'మిరాయ్ 2' షూట్ ప్రారంభం కానుందని సమాచారం. మిరాయ్ విజువల్ ప్రెజెంటేషన్, కథలోని ఫాంటసీ ఎలిమెంట్స్, సూపర్‌హీరో టచ్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ రెండు భారీ సీక్వెల్స్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. వరుస సక్సెస్‌లతో తేజ మార్కెట్ పెరిగిన నేపథ్యంలో, ప్రొడక్షన్ హౌస్ కూడా ఈ ప్రాజెక్టులను పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఈ రెండు సినిమాల ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కాస్టింగ్, టెక్నికల్ టీమ్ ఎంపిక దాదాపు పూర్తయినట్లు ఫిల్మ్‌సర్కిల్స్‌లో టాక్.

తేజ సజ్జా కెరీర్‌లో ఇది అత్యంత కీలకమైన దశ. వరుసగా వచ్చిన రెండు పాన్ ఇండియా హిట్స్ తర్వాత రెండు పెద్ద సీక్వెల్స్ ఒకేసారి చేయాలనుకోవడం పెద్ద సాహసమనే చెప్పాలి. కానీ అతడి పై ఉన్న నమ్మకం, అతడి గత విజయాలు చూస్తే ఈ రెండు చిత్రాలు కూడా మరోసారి పెద్ద సంఖ్యలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే అవకాశం బలంగానే కనిపిస్తోంది.

టాలీవుడ్‌లో 'ఫిదా'తో ఎంట్రీ ఇచ్చిన సాయిపల్లవి తక్కువ సినిమాలు చేసినా తన సహజ నటన, సాంప్రదాయ వస్త్రధారణతో సూపర్‌స్టార్ల సరసన నిలిచేంత భారీ క్రేజ్‌ను సంపాదించుకుంది. నేటి జనరేషన్‌లో సావిత్రి %–% సౌందర్య వంటి మహానటీమణుల వారసత్వాన్ని కొనసాగిస్తున్న అరుదైన నటి అని ప్రేక్షకులు కొనియాడుతున్నారు. గ్లామర్‌కు దూరంగా, శారీతోనే సౌందర్యాన్ని చూపించగలిగిన స్టార్ హీరోయిన్‌గా సాయిపల్లవి ప్రత్యేక గుర్తింపు పొందింది. 'ఫిదా', 'పడి పడి లేచే మనసు', 'లవ్ స్టోరీ', 'విరాట పర్వం' వంటి చిత్రాల్లో పాత్రల్లో పూర్తిగా లీనమై నటించడంతో ప్రేక్షకులు ఆమెకు "లేడీ పవర్‌స్టార్" అని పిలవడం మొదలుపెట్టారు. చిన్నతనంలోనే డాన్స్ నేర్చుకున్న ఆమె ఢీ షోలో చేసిన పర్ఫార్మెన్స్ ఇంకా చాలా మందికి గుర్తే. కేవలం నటనకే విలువనిచ్చే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్‌లో రణ్‌బీర్ కపూర్‌తో 'రామాయణ'లో సీతగా నటిస్తూ అక్కడ కూడా బిగ్ స్కేల్ స్టార్‌డమ్ దిశగా అడుగులు వేస్తోంది. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ నటిస్తున్న 'ఏక్ దిన్' సినిమాలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది.

ఇదిలా ఉంటే%ొ% ఇప్పుడు కెరీర్‌లోనే అతిపెద్ద బ్రేక్‌లలో ఒకటిగా నిలిచే ప్రాజెక్ట్ సాయిపల్లవి చేతిలో పడింది. అదే సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 173వ సినిమా.



# పవర్‌ఫుల్ రోల్!

'పార్కింగ్'తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంతో విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తోందని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల దర్శకుడు ఆమెను కలిసి కథను వినిపించగా కథ ముగిసేలోపే ఓకే చెప్పేసిందట. సాధారణంగా కంటెంట్ నచ్చితేనే సినిమా అంగీకరించే సాయిపల్లవి ఇలా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆ పాత్ర ఎంత బలమైనదో చెబుతోంది. రజనీకాంత్‌తో సాయిపల్లవి మొదటిసారి స్క్రీన్ షేర్ చేయబోతుండటం ఇప్పుడు తమిళ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. రజనీ ఇమేజ్‌కి తగినట్లుగా మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండడం మరో హైలైట్. ఈ సినిమాలో వర్సటైల్ డైరెక్టర్ కదీర్ కూడా కీలక పాత్రలో నటించనున్నారని సమాచారం. ఇప్పటికే ప్రీ%–%ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. మరోవైపు సాయిపల్లవి కోలీవుడ్ హీరో శింబుతో జోడీ కట్టనుందని కూడా టాక్ వినిపిస్తోంది. అసలుగా ఈ కథను వెట్రిమారన్‌సూర్య కాంబినేషన్‌లో తీసుకురావాల్సి ఉండగా ప్రాజెక్ట్ నిలిచిపోయింది. దాంతో అదే స్క్రిప్ట్‌ను శింబుతో చేయాలని నిర్ణయించారు. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్రకు అధిక ప్రాధాన్యత ఉండటంతో సాయిపల్లవిని అనుకుంటున్నారని తమిళ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సాయిపల్లవి అయితేనే ఆ పాత్రకు న్యాయం చేస్తుందని వెట్రిమారన్ భావిస్తున్నారట.



# ఆ జోనర్‌లోకి ఎంట్రీ!

టాలీవుడ్‌లో మాస్ మహారాజా రవితేజ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీ, మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే శైలితో ఆయన ఎన్నో విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు. అయితే గత కొంతకాలంగా రవితేజ కెరీర్ మాత్రం ఊగిసలాటలో ఉంది. ఇటీవల వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో నిలవకపోవడంతో ఆయన గ్రాఫ్ తగ్గుతూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో రవితేజ తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో రవితేజ పేరు యువ దర్శకుడు వశిష్టతో కలిసి వినిపించడం ఆసక్తికరంగా మారింది.



వశిష్ట అంటే టాలీవుడ్‌కు 'బింబిసారా' వంటి బ్లాక్‌బస్టర్‌ను అందించిన దర్శకుడు. తొలి సినిమాతోనే ఫాంటసీ, టైమ్ ట్రావెల్ అంశాలను కమర్షియల్‌గా చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న వశిష్ట, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. ఆయన అసలు పేరు మల్లిడి వెంకట నారాయణ రెడ్డి. వశిష్ఠ తండ్రి మల్లిడి సత్యనారాయణ రెడ్డి ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్‌గా పేరొందారు. దర్శకుడిగా మారకముందు వశిష్ట 'ప్రేమలేఖ' సినిమాతో నటుడిగా కూడా పరిచయం అయ్యారు. ఆ తర్వాత దర్శకత్వం వైపు మళ్లి తన ప్రతిభను పూర్తి స్థాయిలో చూపించారు. 'బింబిసారా' విజయం తర్వాత వశిష్ట కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పైకి వెళ్లింది. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'విశ్వంభర'ను తెరకెక్కిస్తున్నారు. సోషియో–ఫాంటసీ జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమా టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. చిరంజీవి వంటి స్టార్‌తో సినిమా చేస్తున్నా, తన కథలపై ఉన్న నమ్మకాన్ని వశిష్ట ఎక్కడా తగ్గించలేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

క్‌గా మారింది. 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ విజయం తర్వాత తెలుగు ప్రేక్షకుల్లో సై–ఫై జోనర్‌పై ఆసక్తి పెరిగింది. ఈ తరుణంలో రవితేజ %–% వశిష్ట కాంబినేషన్‌లో ఓ సై–ఫై ప్రాజెక్ట్ తెరపైకి రానుందన్న ప్రచారం ఉత్సుకతను రేపుతోంది. ఇటీవల వశిష్ట రవితేజకు ఓ స్టోరీ నెరేషన్ ఇచ్చారని, కథ నచ్చడంతో మాస్ మహారాజా ప్రాథమికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. సినిమా పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని, కమర్షియల్ అంశాలతో పాటు కొత్త కాన్సెప్ట్‌ను మేళవించి తెరకెక్కించాలనే ఆలోచనలో దర్శకుడు ఉన్నారని టాక్. రవితేజ ఇమేజ్‌కు తగ్గ మాస్ ఎలిమెంట్స్‌తో పాటు, సై–ఫై టచ్‌ను బ్యాలెన్స్ చేసేలా కథను రూపొందిస్తున్నారట. అధికారిక ప్రకటన ఇంకా రాలేకపోయినా, ఈ సినిమా షూటింగ్ 2026 సెకండాఫ్‌లో ప్రారంభమయ్యే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

ప్రస్తుతం రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల వచ్చిన 'మాస్ జాతర' మూవీ డిజాస్టర్ కావడంతో ఈ సినిమా ఫలితం ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. మరోవైపు వశిష్ట 'విశ్వంభర' పనుల్లో బిజీగా ఉన్నారు. వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతున్న మాస్ మహారాజాకు, వశిష్టతో సినిమా ఒక కొత్త మలుపు తిప్పుతుందా? టాలీవుడ్‌లో మరో సై–ఫై సెన్సేషన్ క్రియేట్ కాబోతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాలంటే ఇంకొంతకాలం వేచి చూడాల్సిందే.

# అదిరిపోయేలా ఐటెమ్ సాంగ్ ప్లాన్!

టాలీవుడ్‌లో అక్కినేని వారసుడిగా భారీ అంచనాల మధ్య ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అఖిల్ కెరీర్ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. 2015లో 'అఖిల్' చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన ఆయన పదేళ్ల లో ఐదు సినిమా ల్లో నటించగా ఒక్క హిట్ కూడా దక్కలేదు. స్టార్ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నప్పటికీ, సరైన కథలు పడకపోవడం, వరుస పరాజయాలు ఆయన కెరీర్ గ్రాఫ్‌ను కిందికి లాగాయి. ముఖ్యంగా 'ఏజెంట్' సినిమా ఘోర పరాజయం కావడం అఖిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఆ సినిమా తర్వాత దాదాపు రెండేళ్ల పాటు బ్రేక్ తీసుకున్న అఖిల్, తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేసినట్టు కనిపిస్తోంది. భారీ హిట్‌తో ఇండస్ట్రీకి తన సత్తా చూపించాలన్న లక్ష్యంతో 'లెనిన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు.

లెనిన్' అఖిల్ కెరీర్‌లో మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా మారింది. ఈ చిత్రానికి మురలీ కే కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నారు.గత సినిమాల్లా కాకుండా, డీ–గ్లామర్ లుక్‌లో, పక్కా లోకల్ రా క్యారెక్టర్‌లో అఖిల్ కనిపించనున్నాడని టాక్. దీంతో ఈసారైనా అఖిల్ హిట్ కొట్టగలడా లేదా అన్న ఆసక్తి అభిమానుల్లో బాగా పెరిగింది. అక్కినేని కుటుంబానికి చెందిన ప్రతిష్టాత్మక బ్యానర్ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు, టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మి స్తున్నాయి. నాగార్జున, నాగవంశీ కలిసి ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తుండటంతో ప్రాజెక్ట్ స్థాయి అమాంతం పెరిగింది.



# నేనే చెబుతా..

టాలీవుడ్‌లో తన తొలి సినిమాతోనే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న హీరోయిన్లలో మెహ్రీన్ పీర్జాదా ఒకరు. 'కృష్ణగాడి వీర ప్రేమ గాథ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ పంజాబీ భామ, నాని సరసన నటించిన ఆ చిత్రంలో 'మహాలక్ష్మి' పాత్రలో మెహ్రీన్ చేసిన నటనకు ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత 'మహానుభావుడు', 'రాజా ది గ్రేట్', 'F2', 'F3' వంటి వరుస విజయాలతో టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా పేరు తెచ్చు కుంది. ఒక దశలో టాలీవుడ్‌లో అత్యంత బిజీ నటిగా కొనసాగిన మెహ్రీన్, గత కొంతకాలంగా సినిమాలకు కొంత దూరంగా కనిపిస్తోంది.

ఈసారి ఆమె కెరీర్ విషయాలకన్నా, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన రూమర్స్ కారణంగా వార్తల్లో నిలిచింది. గత కొన్ని రోజులుగా మెహ్రీన్ సీక్రెట్‌గా పెళ్లి చేసుకుందంటూ నెట్టింట ప్రచారం జరిగింది. ఓ వ్యక్తితో ఆమె



వివాహం పూర్తయ్యిందని, ఇప్పటికే పెళ్లి బంధంలోకి అడుగుపెట్టిందంటూ కొన్ని కథనాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లుగా, ఒక ప్రముఖ మీడియా సంస్థ కూడా ఈ అంశంపై కథనం ప్రచురించడం చర్చకు దారితీసింది.వ్యవహారం ఎక్కువగా ముదిరిపోవడంతో ఇప్పటివరకు మౌనంగా ఉన్న మెహ్రీన్ చివరకు స్పందించాల్సి వచ్చింది. గత రెండేళ్లుగా తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న తప్పుడు ప్రచారాలను పట్టించుకోలేదని, కానీ ఈసారి మాత్రం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వచ్చిందని ఆమె అసహనం వ్యక్తం చేసింది. తనకు అసలు పరిచయం కూడా లేని వ్యక్తితో పెళ్లి జరిగిందంటూ వార్తలు రాయడం బాధ కలిగిస్తోందని చెప్పింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.